
https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

బుధవారం / మార్చి 22 / 2023
https://vijayamdaily.com

# కృషి వలుడు 'రాయల'



## పాలేరు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం

- సేవ చేయడమే కానీ..చెప్పుకోలేదు..పత్రికల్లో రాయించుకోలేదు
- ఎన్నో అటుపోట్లు ఎదుర్కున్న
- టిక్కెట్ వస్తుందనే నమ్మకం ఉంది
- టిక్కెట్ వచ్చిన రాకపోయిన పార్టీ వీడేది లేదు
- నాకు మిత్రులే కానీ..శత్రువులు లేరు
- అదే నాకు మేలు చేస్తోందన్న రాయల నాగేశ్వరరావు
- పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావుతో విజయం ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ..

6లో....



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

నేను పుట్టింది.. పెరిగింది.. చదవింది.. తిరిగింది.. ఉద్యోగం చేసింది.. వ్యాపారం చేసింది.. అన్ని పాలేరు నియోజకవర్గంలోనే.. నా సేవ పాలేరు నియోజకవర్గ ప్రజలకు అంకితం.. పాలేరు నియోజకవర్గ ప్రజలకే సేవ చేశాను.. చేస్తున్నాను.. చేస్తాను కూడా.. నేను కష్టాన్ని నమ్ముకున్నాను.. కృషితో..పట్టుదలతో ఏ పనినైనా సాధిస్తాను.. చిన్ననాటి నుంచే రాజకీయం అలవాటైంది.. రాజకీయం కోసం ఉద్యోగాలను వదిలేశాను.. రాజకీయాల్లో అటుపోట్లు ఎన్నో ఎదుర్కున్నప్పటికి నిత్యం విద్యార్థినే. నేర్చుకుంటూనే ఉంటాను.. మరి ముఖ్యంగా నాకు శత్రువులు లేరు.. అందరు మిత్రులే.. నేను ఎవరి గురించి తప్పుగా మాట్లాడను.. అందుకే నాపై నాకు నమ్మకం ఉంది.. కచ్చితంగా కాంగ్రెస్ నన్ను గుర్తించి టిక్కెట్ ఇస్తుందనే నమ్మకం ఉంది.. నా పాలేరు ప్రజలకు సేవ చేసుకునే భాగ్యాన్ని కాంగ్రెస్ అందిస్తుందేమోనన్న ధృడసంకల్పం ఉంది.. అందుకే నేను ఎప్పుడు కృషి వలుడ్నే అంటూ పీసీసీ మెంబర్ రాయల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. ఉగాది పర్వదినం సందర్భంగా పీసీసీ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల నాగేశ్వరరావుతో

'విజయం' ప్రతినిధి ప్రత్యేక ఇంటర్వ్యూ.


### రాజకీయ ప్రవేశం

చిన్ననాటి నుంచి రాజకీయ కుటుంబమే కానీ.. నేను ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొనలేదు. మా నాన్న సీపీఎం పార్టీ అయినప్పటికి నేను సీపీఎం సభ్యత్వం కూడా తీసుకోలేదు. సానుభూతిపరుడిగా ఉండేవాడ్ని. మొదటి సారిగా మెగస్టార్ చిరంజీవి అభిమానంతో 2009లో ప్రజారాజ్యం పార్టీలో చేరడం జరిగింది.

### లక్ష్యం

పాలేరు ప్రజలకు సేవ చేయడమే నా లక్ష్యం. ఎమ్మెల్యే అయిన కాకపోయిన సేవ చేస్తూనే ఉంటా.. శాసన సభ్యుడిగా అవకాశం రావాలని కోరిక ఉంది. కాంగ్రెస్ పార్టీ ఆవకాశం ఇస్తే.. ప్రజలు ఆశీర్వదిస్తే నా కోరిక నేరవేరే అవకాశం ఉంది. ఎమ్మెల్యేగా మరింత సేవ చేసుకునే భాగ్యం నాకు వస్తుందనే నమ్మకం ఉంది.

https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
బుధవారం / మార్చి 22 / 2023
https://vijayamdaily.com



# 'శోభ' కృత నామం

## కొంగత్త ఆశలతో కొత్త సంవత్సరంలోకి

### తెలుగు నూతన సంవత్సరానికి స్వాగతం
### ఎన్నికల ఈయర్‌గా రాజకీయ నేతల నామకరణం



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

కొంగొత్త ఆశలతో..ఆశయాలతో.. ఆలోచనలతో.. అద్భుతాలో..ఆనందాల నడుమ జరుపుకునే నూతన సంవత్సరాది వేడుక 'ఉగాది'. ఉగాదిలో 'ఉగ' అనగా నక్షత్ర గమనం అని, 'ఆది' అనగా మొదలు అనగా ప్రపంచం జన్మ ఆయుష్షులకు మొదటిరోజు కనుక 'ఉగాది' అయినది. ఇది తెలుగు వారి మొదటి పండుగ, తెలుగు సంవత్సరం ఈరోజు నుంచే ప్రారంభమవుతుందని ఇది తెలుగు వారి పండుగగా గుర్తింపు తెచ్చుకుంది. చైత్ర శుద్దపాఢ్యమి నాడు వచ్చే ఈ పర్వదినానికి ఎంతో ప్రాముఖ్యత ఉందంటూ ఉగాది రోజు చేసుకునే ముఖ్యమైన వంటకం ఉగాది పచ్చడి అని ఇది షడ్రుచుల సమ్మేళనంగా చేసే ఈ పచ్చడి జీవితంలో జరిగే వివిధ అనుభవాలను సూచిస్తుందని పచ్చడిలో వాడే ఒక్కొక్క పదార్థం ఒక్కో భావానికి ప్రతీక అని 'బెల్లం'-తీపి, ఆనందానికి, 'ఉప్పు' ఉత్సాహనికి, 'వేపపువ్వు--చేదు, బాధ కలిగించే అనుభవానికి, 'చింతపండు'-పులుపు, నేర్పుగా వ్యవహరించాడానికి, 'పచ్చిమామిడి'-వగరు, కొత్త సవాళ్లకు, 'కారం'-సహనం కోల్పోకుండా ఉండడానికి అని వివరిస్తూ ప్రతి ఒక్కరు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు సంవత్సరాదికి ప్రగాడంగా స్వాగతం పలుకుతున్నారు.. ఈ ఏఢాది అంతా శోభకృతంగా ఉండాలని ప్రజలందరు కోరుకుంటున్నారు.. ఇంటిల్లిపాది శుభంతో సుఖసంతోషాలతో శోభాయనంగా ఉండాలంటూ ఆ దేవదేవుళ్లను ప్రార్థిస్తున్నారు.

2లో..



## కాంగ్రెస్ పార్టీతోనే
# బంగారు తెలంగాణ సాధ్యం

నర్సింలగూడెంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు

2లో..



(కూసుమంచి-విజయం న్యూస్)

కాంగ్రెస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యమని టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు తెలిపారు. పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం నర్సింహులగూడెం గ్రామంలో హాథ్ సే హాథ్ జోడో యాత్రలో టీపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర స్ఫూర్తితో ప్రతి గడప గడపకు వెళ్ళి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తు,రాహుల్ గాంధీ గారి సందేశాన్ని విస్తృతంగా ప్రచారం చేస్తూ,ప్రజలందరితో మమేకమై కాంగ్రెస్ వాదాన్ని వినిపిస్తూ, యాత్రను కోనసాగిస్తున్నారు.

## పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీల
# విభిన్న ఆందోళన

- పార్లమెంట్ ఫస్ట్ ఫ్లోర్ ఎక్కి బ్యానర్లు, నినాదాలతో హెూరెత్తించిన ఎంపీలు
- ఎంపీల ఆందోళనతో ఆసక్తికర చర్చ
- పార్లమెంట్ లో వాయిదాల పర్వం
- అదానీ అంశంపై జేపీసీకి బీఆర్ఎస్ డిమాండ్
- మోదీ నోరు విప్పాలి : నామ నాగేశ్వరరావు డిమాండ్
- కావాలనే పార్లమెంట్ లో వాయిదాల పర్వం
- ప్రజలు గమనిస్తున్నారు... కేంద్రానికి గుణపాఠం ఖాయం
- లోక్ సభలో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు

2లో..




ఖమ్మం ప్రతినిధి, మార్చి 21(విజయం న్యూస్):

అదానీ అంశంపై బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు పార్లమెంట్ లో కేంద్రంపై మరింత పట్టు బిగిస్తున్నారు. పట్టిన ఉడుం పట్టుతో దృఢ సంకల్పంతో మరింత ముందుకు సాగుతున్నారు. మోడీ దిగోచ్చి, వాస్తవాలు ప్రజల ముందుంచేంత వరకు పోరాటాన్ని మరింత ఉధృతం చేయాలనే లక్ష్యంతో కార్యోన్ముఖులై ఢిల్లీ కేంద్రంగా సత్తా చాటుతున్నారు. మంగళవారం కూడా అదానీ అంశంపై ఎంపీల విభిన్న ఆందోళనతో పార్లమెంట్ హెూరెత్తింది.

# 'శోభ' కృత నామం

**ఎన్నికల ఈయర్‌గా**

శోభకృత నామ సంవత్సరంను రాజకీయ పండితులు ఎన్నికల నామ సంవత్సరంగా పిలుస్తున్నారు. మార్చి నుంచి మార్చి వరకు అనేక ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. వచ్చే డిసెంబర్ మాసంలో జనరల్ ఎన్నికలు, జనవరిలో పంచాయతీ ఎన్నికలు, ఫిబ్రవరిలో ఎంపీ ఎన్నికలు, మార్చిలో మండల పరిషత్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. గత 2018-19లో ఇదే నెలలో ఎన్నికలు జరిగాయి. ఒక వేళ ముందస్తు ఎన్నికలు వచ్చినప్పటికి అక్టోబర్ మాసంలో జనరల్ ఎన్నికలు జరిగినా, జనవరిలో పంచాయతీ, ఫిబ్రవరిలో పార్లమెంట్, మార్చిలో మండల పరిషత్ ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. అందుకే ఈ శోభకృత నామ సంవత్సరాన్ని ఎన్నికల నామ సంవత్సరంగా రాజకీయ విశ్లేషకులు పిలుస్తున్నారు. దీంతో ఎంతో మంది జీవితాల్లో మార్పులు రావోచ్చు.. కొందరు ఓడిపోవచ్చు.. కొందరు గెలవొచ్చు.. కానీ గెలిచిన, ఓడిన పైసల విషయంలో పోటీ చేసినవారందరు బాధపడాల్సిందే. ఎందరో జీవితాలతో ఈ ఏడాది సర్కస్ చేసుకునే అవకాశం ఉంది. సర్కస్ ఎందుకన్నానంటే ఎన్నికలు జూదం తో సమానం.. ఆ జూదంలో ఎవరిది పై చెయ్యి అవుతుందో తెలియదు.. అందుకే సర్కస్ అనాల్సి వచ్చింది. చూద్దాం రాబోయే రోజుల్లో శోభకృత నామ సంవత్సరం ఎంతమందికి మేలు చేస్తుందో..?



**రాష్ట్ర ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు:- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్**

తెలుగు నూతన సంవత్సరాది శోభకృత నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ రాష్ట్ర ప్రజలందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో జరుపుకోవాలని మంత్రి పువ్వాడ ఆకాంక్షించారు.తెలంగాణ రాష్ట్రంలో ఈ నూతన తెలుగు సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వ కృషి,దైవకృపతో బ్రహ్మాండంగా పంటలు పండుతాయని, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర వస్తుందన్నారు.రైతు సంక్షేమ ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. గడచిన ఎనిమిదేళ్లలో మనం దుర్భిక్షాన్ని ఎరుగమని, పంటలు ఇబ్బడి ముబ్బడిగా పండినాయని అన్నారు. పండించిన పంటలను కేంద్ర ప్రభుత్వం కొనలేని స్థాయికి నేడు రైతాంగం ఎదిగింది అని చెప్పడానికి గర్వంగా ఉందన్నారు.ఈ శోభకృత నామ సంవత్సరంలో మరింత సంక్షేమం, అభివృద్ధి సాధిస్తామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వం లో ఖమ్మం జిల్లా మరింత ప్రగతి సాధించనుందని అని మంత్రి అజయ్ కుమార్ అన్నారు. సీతారామ ప్రాజెక్ట్ ద్వారా పంటలను సస్యశ్యామలం చేసి, సీతమ్మ సాగర్ కు సంబంధించిన అనకట్టకి వడి వడిగా అడుగులు పడుతున్నాయని, నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని వివరించారు.తద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు గోదావరి జలాలను పారించుకునే అద్భుత అవకాశం లభిస్తుందన్నారు.ఖమ్మం నలువైపులా అభివృద్ధి జరుగుతుందని, రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రతి నియోజకవర్గంకు 3వేల మందికి ఒక్కొక్కరికి రూ.3 లక్షలు చొప్పున ప్రభుత్వం ద్వారా సొంత జాగాలో ఇళ్ళు కట్టుకోడానికి నిధులు అందిస్తామన్నారు.ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో మొత్తం 30వేల మందికి లబ్ధి జరుగుతాదని అన్నారు.అనతికాలంలోనే అన్ని రంగాలను పటిష్టపరుచుకున్నామని, శోభకృత నామ సంవత్సరంలో తెలంగాణ మరింత గొప్పగా అభివృద్ధి సాదించనున్నది అని మంత్రి పువ్వాడ అన్నారు.అభివృద్ధిలో దేశానికి తెలంగాణ రోల్ మోడల్ గా మారింది అని తెలిపారు.కొత్త ఆశలతో ఉగాదికి స్వాగతం

**- కష్టాలు తొలగి,కొత్త ఆశలతో జీవించాలి : నామా**



శ్రీశుభకృత్ నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఇక్కడ పత్రికలకు ప్రకటన విడుదల చేశారు. హిందువులు అత్యంత ఇష్టంగా జరుపుకునే తొలి పండుగ ఉగాదిని అంతా సంతోషంగా కన్నులపండువగా జరుపుకోవాలన్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పండుగను ప్రజలు అత్యంత ఉ త్సాహంతో భక్తి శ్రద్ధలతో శోభాయమానంగా జరుపుకోవాలని నామ ఆకాంక్షించారు. కొత్త సంవత్సరంలో జీవితాల్లోని నీలినీడలు తొలిగిపోయి, సరికొత్త ఆశలతో ఉల్లాసంగా గడపాలని నామ అన్నారు. ఈ కొత్త సంవత్సరం అంతా సరికొత్త విజయాలతో సంతోషం ప్రతి ఇంట పొంగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరి ఇంట ఈ ఉగాది శుభాలను తీసుకొస్తుందని ఆశిస్తున్నానని అన్నారు. ఉగ అంటే నక్షత్ర గమనం.ఆది అంటే మొదలు అని అర్థం. అంటే ఈ సృష్టి, ప్రపంచ నక్షత్ర గమనం మొదలైనటువంటి మొదటి రోజే ఉగాది అని నామ పేర్కొన్నారు. పాశ్చాత్యులు జనవరి ఒకటో తేదీని కొత్త సంవత్సరంగా భావిస్తే, తెలుగు వారు మాత్రం ఉగాది రోజునే కొత్త సంవత్సరం ఆరంభంగా భావిస్తారని నామ పేర్కొన్నారు. వసంత మాసంలో వచ్చే ఈ పండుగకు ప్రకృతికి ఎంతో అవినాభావ సంబంధం ఉంటుందన్నారు. ప్రకృతితో సమ్మిళితమైన పండుగ కాబట్టే ఆ రోజు ఉగాది పచ్చడిని ఆస్వాదిస్తూ అందరూ పండుగ జరుపుకుంటారని అన్నారు. వేప పువ్వులు, మామిడికాయలు, బెల్లం,కొబ్బరి,అరటి,పండ్లు, ఉప్పు, కారం ఇలా ఆరు రుచులు తెలిసేలా షడ్రుచుల సంగమంగా ఉగాది పచ్చడి తయారు చేసి, పండుగను జరుపుకుంటారని అన్నారు. రైతులు కొత్త పంటలు ఇంటికి రావడంతో ఎంతో ఆనందంతో కొత్త జీవితానికి నాందిగా ఉగాదిని కన్నుల పండుగగా జరుపుకుంటారని అన్నారు. తెలుగు వారి లోగిళ్లలో పంచాంగ శ్రవణం ఘనంగా నిర్వహిస్తుంటారని నామ చెప్పారు.

**- ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు : పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు**



తెలుగు ప్రజలందరికీ శ్రీ శోభ కృత్ నామ సంవత్సర సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం పత్రికా ప్రకటన విడుదల చేశారు. షడ్రుచుల సమ్మేళనంతో ప్రారంభమయ్యే ఉగాది కొత్త లక్ష్యాలకు దోహదపడాలని తెలిపారు. ఉగాది పండుగ తెలుగు వారందరికీ ఎంతో ప్రీతికరమైనదని అన్నారు. ఉగాది తోనే మనకు సంవత్సరం ప్రారంభమవుతుందని తెలిపారు. ఉగాది సందర్భంగా తెలుగు ప్రజలకు ఆనందంతో పాటు సిరి సంపదలు ప్రసాదించాలని భగవంతుని కోరుతున్నట్లు పేర్కొన్నారు.

**- ఉమ్మడి జిల్లా ప్రజలకు మాజీ ఎంపీ పొంగులేటి ఉగాది శుభాకాంక్షలు**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు శ్రీ శోభకృత్ నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పాడిపంటలతో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ప్రతిఒక్కరిపై దేవుని కృప ఉండాలని ఆకాంక్షించారు.



## పార్లమెంట్‌లో బీఆర్ఎస్ ఎంపీల విభిన్న ఆందోళన

మొదటి పేజీ తరువాయి..

అదానీ - హిడెన్ బర్గ్ అంశంపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ వేయాలి....అదానీని అరెస్ట్ చేయాలి... ప్రధాని మోదీ నోరు తెరిచి వాస్తవాలు ప్రజలముందుంచాలని డిమాండ్ చేస్తూ , బిగ్గరంగా నినాదాలు చేస్తూ బీఆర్ఎస్, విపక్ష ఎంపీలు పార్లమెంట్ బిల్డింగ్ లోని ఫస్ట్ ఫ్లోర్ పైకి ఎక్కి ఆందోళనకు దిగడంతో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. రోజు వారీ ఆందోళనకు భిన్నంగా ఎంపీలు మంగళవారం పార్లమెంట్ భవన్ లోనే ఆందోళనకు దిగడం సర్వత్రా చర్చనీయమైంది. ఉదయం సభ వాయిదా పడగానే బీఆర్ఎస్ , విపక్షాల ఎంపీలు పార్లమెంట్ భవనంలోని ఫస్ట్ ఫ్లోర్ కు చేరుకుని, నినాదాలున్న ఫ్లెక్సీ బ్యానర్ తో ప్రత్యేకంగా ఆందోళన చేయడం దేశ ప్రజల్ని ఆశ్చర్యానికి గురిచేసింది. పార్లమెంట్ చరిత్రలో ఈ తరహాలో ఎంపీలు ఆందోళనకు దిగడం చాలా అరుదంటున్నారు.ఈ సందర్భంగా లోక్ సభ లో బీఆర్ఎస్ పక్ష నాయకులు నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇప్పటికైనా ప్రధాని మోదీ మౌనాన్ని వీడాలని కోరారు.తక్షణమే అదానీ అంశంపై జాయింట్ పార్లమెంటరీ కమిటీని వేసి, పార్లమెంట్లో ఈ అంశంపై చర్చకు అనుమతించాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై దేశ వ్యాప్తంగా ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని భావిస్తున్నారని, కేంద్రం నోరు మెదపకపోవడంతో అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఏమీ లేకపోతే పార్లమెంట్ లో ఎందుకు చర్చ జరపకుండా పారిపోతున్నారని నామ కేంద్రాన్ని ప్రశ్నించారు. బాధ్యత గల ప్రతిపక్షం కనుకనే బీఆర్ఎస్ ప్రజల పక్షాన నిలబడి ఉద్యమిస్తోందని తెలిపారు. కేంద్రం మొండికేస్తే మరింత రాటుతేలుతామని స్పష్టం చేశారు. సభలను కావాలనే వాయిదా వేసుకుంటూ పోతూ కేంద్రం అదానీకి అంటకాగుతుందని, ప్రజలు గమనిస్తున్నారని , మోదీ దిగిరాకపోతే సరైన సమయంలో సరైన గుణపాఠం నేర్పడం ఖాయమని నామ పేర్కొన్నారు.అదానీ అంశంపై చర్చించకుండా సభలను కావాలనే వాయిదా వేస్తూ విలువైన సమయాన్ని, ప్రజా ధనాన్ని కేంద్రం వృధా చేస్తుందని నామ అన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే బంగారు తెలంగాణ సాధ్యం

మొదటి పేజీ తరువాయి..

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ని గెలిపించాలని కోరారు.. ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు.. మోడీ ఉద్యోగాలు ఇస్తా అని చెప్పి,ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నారని అన్నారు. రేషన్ షాపు లో కేవలం బియ్యం మాత్రమే ఇస్తున్నారు..గతంలో 9రకాల సరుకులు మనం ఇచ్చామని అన్నారు. రెండు సార్లు ముఖ్యమంత్రి అయిన కెసిఆర్ మీ నర్సింహులగూడెం గ్రామానికి ఒక్క ఇల్లు ఇవ్వలేదని, మతం పేరిట ప్రజలను విడగొడుతున్న బిజెపికి నూకలు చెల్లాయని అన్నారు. కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని, రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తామని, ప్రజలకు అండగా నిలుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు నాగిరెడ్డి రమేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు యడవల్లి రాంరెడ్డి, గొల్లపూడి వీరన్న, మల్సూరు, లింగేశ్వరర్ తదితరులు హాజరైయ్యారు.

## కంటి వెలుగు దేశానికి ఆదర్శం"

**తిరుమలాయపాలెం, మార్చి 21 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సోలీపురం గ్రామంలో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ అన్నారు. ప్రతి ఒక్కరికీ కంటి చూపు చాలా ముఖ్యమైనదని,రూ.వేలు వెచ్చించి నిరుపేదలు కంటి పరీక్షలు చేయించుకునే స్థితిలో ఉండరని గమనించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వారి కోసమే ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. తిరుమలాయపాలెం మండలం సోలీపురం గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మంగళవారం ఆయన ప్రారంభించారు.పరీక్షలతోపాటు కళ్ల అద్దాలనూ ఉచితంగా అందచేయడం గొప్ప విషయమని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నేడు అన్ని రాష్ట్రాలు అవలంబించాలనే ఆలోచనలో పడ్డాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ హలావత్ జ్యోతీ-శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్,ఎంపీఓ రాజేశ్వరి, జడ్పీటీసీ సభ్యులు బెల్లం శ్రీనివాస్,ఉప సర్పంచ్ వెంకన్న, టిఆర్ఎస్ నాయకులు సామ వెంకట రెడ్డి,పంచాయతీ సెక్రెటరీ, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఘనంగా

# ఉగాది వేడుకలు

### ఆనందోత్సవాలతో జరుపుకున్న చిన్నారులు

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

శ్రీ శోభకృత నామ సంవత్సర ఉగాది పర్వదినం సందర్భంగా ఖమ్మం నగరంలోని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు సాంప్రదాయ వస్త్ర వేషాధారణలతో నూతన తెలుగు సంవత్సరానికి స్వాగతం పలికారు. తొలత భక్తి శ్రద్ధలతో సరస్వతి దేవి, లక్ష్మీదేవికి పూజలు నిర్వహించారు. ఈ తెలుగు నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని వారు దేవునిని ప్రార్థించారు. ఈ సందర్భంగా పాఠశాలకు కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ శోభకృత నామ ఉగాది సంవత్సరంలో విద్యార్థులు చదువులో విజయం సాధించాలని, చిన్నారులకు ఉగాది శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చింతనిప్పు సుకన్య,ప్రిన్సిపాల్ విజయకుమారి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

### రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా

### 'ఉగాది' వేడుకలు

స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్




స్కూల్‌లో తెలుగు సంవత్సరాది (ఉగాది) వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో తెలుగు వారికి అత్యంత ప్రీతిపాత్రమైన తెలుగు సంవత్సరాది ఐన ఉగాది పండుగను విద్యార్థులు నూతన వస్త్రాలు ధరించి, మామిడి తోరణాలు తరగతి గదులకు అలంకరించి, నవ వసంతానికి స్వాగతం పలికి, షడ్రుచుల సమ్మేళనమైన ఉగాది పచ్చడిని తమ స్నేహితులకు, ఉపాధ్యాయులకు పంచుతూ శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందుతూ చిరునవ్వులను చిందిస్తూ ఎంతో ఉత్సాహంగా కేరింతల నడుమ ఉగాది పండుగను జరుపుకోవడం జరిగింది. కొంతమంది చిన్నారులు పంచాంగ శ్రవణం చేశారు. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు,డైరెక్టర్ కొండా కృష్ణవేణిగారు పాల్గొని, ప్రతి విద్యార్థికి తమ జీవితంలో జయాపజయాలు, కష్టసుఖాలు, మంచి చెడులు ఉగాది పచ్చడిలోని ఆరు రుచుల సమ్మేళనం వలే ఉంటాయని పండుగ




యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తూ విద్యార్థులకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు యం.ప్రసన్నరావు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.



# దళారి "సైదులు" చేపల దందా!

**తిరుమలాయపాలెం, మార్చ్ 21 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల పరిధిలోని సుబ్లేడు పెద్ద చెరువులో చేపల వేట గ్రామ ప్రజలకు అధిక ధరలకు విక్రయాలు మత్స్యకారులను ప్రలోభ పెట్టి ఇతర ప్రాంతాల మత్స్యకారులతో దళారి ఆగడాలు మత్స్యశాఖ నిబంధనలకు,ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు స్థానికులను కాదని ఇతర ప్రాంతాలకు తరలింపు. డంపర్లు,డీసీఎంల ద్వారా రాష్ట్రాలు దాటిస్తూ లక్షలు గడిస్తున్న దళారి సైదులు పై స్థానిక గ్రామస్తులు తిరగబడ్డారు. గతేడాది తూతూ మంత్రంగా కేసు నమోదు నేలకొండపల్లి కి చెందిన ఓ దళారీకి కొమ్ము కాస్తున్న మత్స్యశాఖ అధికారి తిరుమలాయపాలెం మండలంలో గత కొన్నేళ్లుగా నడుస్తున్న దళారి చీకటి చేపల వేట దందా మండల పరిధిలోని గ్రామాలలో చేపల చెరువులో అక్రమార్కులు పాలుపంచుకుంటున్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల పేరిట గ్రామ పరిధిలో ఉన్న సొసైటీ బ్యాంకులను అనుసంధానం చేసుకొని చెరువులో చేపలను సబ్సిడీ రూపంలో పంపిణీ చేస్తున్న కొందరు మత్స్యకారులు అధికారులతో కలిసి దళారీలతో చేతులు, కలుపుతున్నారు మత్స్యశాఖ నిబంధనల ప్రకారం మత్యకారులు ఆ గ్రామ పరిధిలోని, చెరువు ఆయకట్టు ప్రాంతంలో ఉన్న రైతులకు, చెరువు నీరు ద్వారా భూములు జాలుపట్టి నష్టపోతున్న రైతులకు, ఆ గ్రామ ప్రజలకు తక్కువ రేట్లకు విక్రయించకుండా మత్స్యశాఖ నిబంధనలకు, ప్రభుత్వ లక్ష్యానికి తూట్లు పొడుస్తూ రైతుల పొట్ట కొడుతున్నారు. మంగళవారం సుబ్లెడు పెద్ద చెరువులో చేపల వేటలో భాగంగా చేపల కొనుగోలు కొరకు ఆ గ్రామ ప్రజలు తరలివచ్చారు. స్థానికులను కాదని ఆ చెరువు సొసైటీ మత్స్యకారులను ప్రలోభ పెట్టి ఇతర ప్రాంతాల మత్స్యకారులతో దళారీలు కలిసి ధనార్జన ధ్యేయంగా ఓ దళారికి మత్స్యశాఖ అధికారులు కొమ్ముకాస్తూ డంపర్లు,డీసీఎంల ద్వారా రాష్ట్రాలు దాటిస్తూ లక్షలు గడిస్తున్నారు ఆ గ్రామ ప్రజలు అక్కడ దళారులను రేట్లు తగ్గించాలని నిలదీయగా మీరు తీసుకుంటే తీసుకోండి లేకపోతే వెళ్లిపోండి అంటూ దురుసుగా సమాధానం చెప్పడంతో ఆ గ్రామ రైతులకు దళారులకు మధ్యన తీవ్ర ఘర్షణలు జరిగాయి. ఇంత జరుగుతున్న మత్స్య శాఖ ఏడి అక్కడికి రాకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. తక్షణమే మండలాలలోని చెరువులలో దళారీల వ్యవస్థను రద్దుచేసి గ్రామ ప్రజలకు, పరిసర ప్రాంత ప్రజలకు, చేపలు అందుబాటులో ఉండే విధంగా మత్స్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాల్సిందిగా గ్రామ ప్రజలు కోరుతున్నారు.



## ప్రజాస్వామ్య పరిరక్షణకు లౌకిక వాద పార్టీలన్నీ ఐక్యం కావాలి

– సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

ఏన్కూరు, మార్చి 21 (విజయం న్యూస్)

ప్రజాస్వామ్య పరిరక్షణకు లౌకిక వాద పార్టీలన్నీ ఐక్యం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం పేర్కొన్నారు. మంగళ వారంరాత్రి జన చైతన్య యాత్ర ఏన్కూరు కి చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగ విలువల్ని తుంగలో తొక్కుతుందని అన్నారు. దేశ రక్షణ కోసం లౌకికవాదులందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేసి భారతదేశాన్ని హిందూ రాజ్యాంగ మార్చడానికి బిజెపి పార్టీ కుట్రలు పన్నుతుందని ఆరోపించారు. 80 లక్షల కోట్ల నల్లధనాన్ని తీసుకొస్తా మనీ చెప్పి గద్దెనెక్కిన బిజెపి పార్టీ ఒక్క పైసా కూడా తీసుకురాకపోవడం శోచనీయమన్నారు. ప్రతిపక్ష పార్టీలపై ఈడీలతో దాడులు చేస్తున్న మోదీ 17 లక్షల కోట్లు అక్రమాలకు పాల్పడ్డ ఆదానిపై ఎందుకు కేసులు పెట్టడం లేదని విమర్శించారు ఈడి కేసులు తో భయపెట్టి 8 రాష్ట్రాల్లో ప్రభుత్వాన్ని పడగొట్టిన పాపం బిజెపి దేనని అన్నారు. బిజెపి పార్టీ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో ఎన్నికల ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్రంలో ఒక్క ఇల్లు కూడా నిర్మించలేదని చెప్పారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చెరుకుమల్లి సీతారాములు, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు భాస్కర్, ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్య వీరభద్రం, జిల్లా నాయకులు బుగ్గవీటి సరళ, పొన్నం వెంకటేశ్వర్లు, మండలం నాయకులు దంతే బోయిన నాగేశ్వరరావు,భూక్యా బాలాజీ,ఏర్పుల రాములు, లెనిన్, లక్ష్మ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### పాత్రికేయుడు "ప్రవీణ్"కు బిఆర్ఎస్ నాయకుల పరామర్శ

**తిరుమలాయపాలెం, మార్చ్ 21 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెంలోని పాత్రికేయుడు ప్రవీణ్ కుమార్ ఇటీవల రొడ్ ప్రమాదానికి గురై శస్త్ర చికిత్స అనంతరం కోలుకుని ఆసుపత్రి నుంచి డిశ్చార్జై ఇంటికి చేరుకున్నాడు సూర్య పాత్రికేయుడు లంజపల్లి ప్రవీణ్ కుమార్‌ని కొక్కిరేణి ఎంపీటీసి గుగ్గిళ్ల అంబేద్కర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చామకూరి రాజు,టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పరికపల్లి చంద్రశేఖర్ మంగళవారం ఆయన నివాసంలో పమర్శించారు. ఈ కార్యక్రమంలో కిషోర్,బిఆర్ఎస్ నాయకులు,గ్రామస్థులు పాల్గొన్నారు.



ఖాళీల వివరాలు :

ఖమ్మం: స్టాఫ్ రిపోర్టర్, ఖమ్మం ఆర్‌సి ఇన్‌చార్జ్, ఖమ్మం నగరం,కార్పో రేషన్, క్రైమ్, ఎడ్యూకేషన్.

పాలేరు: నేలకొండపల్లి, ఖమ్మం రూరల్.

మధిర: ముదిగొండ, బోనకల్, చింతకాని, మధిర టౌన్, మధిర ఆర్‌సి ఇన్‌చార్జ్.

సత్తుపల్లి: సత్తుపల్లి ఆర్‌సి ఇన్‌చార్జ్. సత్తుపల్లి టౌన్, ఎడ్యూకేషన్ పెనుబల్లి, వేంసూర్, కల్లూర్.

వైరా: వైరా ఆర్‌సి ఇన్‌చార్జ్. వైరా టౌన్,సుజాత నగర్, కొణిజర్ల, కారేపల్లి.

విలేకర్లు కావలెను

www.epaper.vijayamdaily.com

విజయం

అక్షర సమరానికి నాంది

సమాజం, స్థానిక రాజకీయ అంశాలపట్ల కనీసం అవగాహ కలిగి ఉండి చక్కని రాత, ఓర్పు , నేర్పు గల జర్నలిస్టులకు విజయం తెలుగు దిన పత్రిక ఆహ్వానం పలుకుతోంది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాత్రికేయులుగా ప్రతిభను చాటేందుకు అసక్తి గల వారు సంప్రదించగలరు.

సంప్రదించాల్సిన నెంబర్: 9346985298,9177450436



## ఇంజనీరింగ్ చీఫ్ ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ నాగేంద్ర కలిసిన సండ్ర

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ కల్లూరు పెనుబల్లి వేంసూరు ఆయకట్టులకు నాగార్జునసాగర్ఎన్ఎస్పీ నీటిని ఏప్రిల్ 10 వరకు విడుదల చేయాలని హైదరాబాదు నందు ఇంజనీరింగ్ చీఫ్ ఆపరేషన్ అండ్ మెయింటినెన్స్ నాగేంద్ర కుమార్ ని కలిసి సత్తుపల్లి శాసనసభ్యులు గారు కోరారు. గత కొన్ని రోజుల క్రితం అధికారుల సమన్వయ లోపంతో సత్తుపల్లి నియోజకవర్గంలోని మండలాల్లో నాగార్జునసాగర్ ఆయకట్టు పంట పొలాలు నీరు అందకపోవడంతో రైతులు తెలపగా హుటాహుటిన ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి అధికారులను సమన్వయ పరిచి సాగర్ జలాలను విడుదల విడుదల చేయగా, ఆయకట్టు పంట పొలాలకు పూర్తిస్థాయిలో నీరు అందించే విధంగా ఏప్రిల్ 10 వరకు నీటిని విడుదల చేయాలని, కుంటలు చెరువులు నిండే విధంగా ఒక ప్రణాళికను సిద్ధం చేసి రైతులకు పూర్తి స్థాయిలో నీరు అందించాలని ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కోరారు.




## కార్బోరహిత మామిడి పండ్ల మేళ ప్రారంభం

### మేళను సందర్శించిన ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి అనసూయ.

**(ఖమ్మం-విజయం న్యూస్)**

ఖమ్మం నగరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ప్రాంతంలో మంగళవారం నుండి కార్బోరహిత మామిడి పండ్ల అమ్మకాలను నిర్వహించారు. ఈ కార్బోరహిత మామిడి పండ్ల మేళను ఉద్యానవన, పట్టు పరిశ్రమ అధికారి అనసూయ సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఉత్తమ రైతు బాణోత్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాల నుండి నగర ప్రజలకు ఎటువంటి రసాయన పదార్థాలు వాడకుండా కార్బోరహిత మామిడి పండ్లను అందిస్తున్నామని తెలిపారు. ఈసారి మార్కెట్లోకి చిన్న రసాలు , పెద్ద రసాలు మరియు బంగినపల్లి మామిడి పండ్ల వచ్చాయని సుమారుగా 80 రూపాయల నుండి 100 రూపాయలు వరకు ధరలు ఉన్నాయని పేర్కొన్నారు. ఉగాది సందర్భంగా ఉగాది పచ్చడ కొరకు పుల్లటి మామిడి కాయ ఒకటి ఉచితంగా ఇస్తారని పేర్కొన్నారు. గాంధీ చౌక్ మద్ది బాబు కాంప్లెక్స్ పక్కన కూడా ఈ అమ్మకాలు ఉన్నాయని అన్నారు. వివరాలకు ఈ క్రింది నెంబర్ 9908848371, 9676828365 సంప్రదించగలరు.

## నష్టపోయిన పంటలను పరిశీలించిన అధికారులు, ప్రజాప్రతినిధులు

**కామేపల్లి మార్చి21( విజయం న్యూస్)**



కామేపల్లి మండల పరిధిలో కొమ్మినేపల్లి, కొండాయిగూడెం ,జాస్తిపల్లి ముచ్చర్ల రెవిన్యూ గ్రామాలలో గత నాలుగు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న పంటలను డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, ధనియాకుల మాధవరావు,రాములు , మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి, క్షేత్రస్థాయిలో మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా రైతులకు తగు సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ఎస్కే. మున్ని, జీ .ఉష, బి .మహేష్, బి.జగదీశ్వర్ ఎం. చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

## 23న బహిరంగ సభను జయప్రదం చేయండి

### - విలేకర్ల సమావేశంలో సీపీఎం కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

**(ఖమ్మం-విజయం న్యూస్)**

జన చైతన్య యాత్రలో భాగంగా ఈనెల 23 గురువారం సాయంత్రం 5కు ఖమ్మం నగరం గాంధీ చౌక్ లో జరగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కోరారు. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవనంలో జరిగిన టూ టౌన్ కమిటీ సమావేశం పి.వాసు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మూడోవ సారి బీజేపీ అధికారంలో వస్తే ఈ దేశాన్ని కార్పొరేట్ సంస్థలకు అమ్మడం ఖాయమని ఆరోపించారు. దేశాన్ని దోచుకోవడానికి అదానీ, అంబానీ లాంటి పెట్టుబడిదారులకు మోడీ స్వేచ్ఛ ఇచ్చాడని ఆరోపించారు. దేశ సంపద అంతా వారు కొల్లగొడుతున్నరని, మరోవైపు ఈ దేశంలో లౌకిక తత్వానికి తూట్లు పొడవటం లాంటి పనులు బీజేపీ నేతలు బాధ్యత తీసుకున్నారని విమర్శించారు. రాబోయే కాలంలో బీజేపీ ప్రభుత్వాన్ని దింపకపోతే దేశం సర్వనాశనం అవుతుంది అని ఆందోళన వ్యక్తం చేశారు. బీజేపీ దుర్మార్గాలను ప్రజలకు చెప్పడం కోసం జన చైతన్య యాత్ర ప్రారంభం అయింది అని తెలిపారు. 23న జరిగే సభలో ఖమ్మం మాజీ ఎంఎల్ఏ తమ్మినేని వీరభద్రం, పోతినేని సుదర్శన్ తదితర నాయకులు పాల్గొంటారు అని తెలిపారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్, జిల్లా




కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు నర్రా రమేష్, గౌస్, మచ్చా సూర్యం, భుక్యా ఉపేంద్ర, హుస్సేన్, భద్రం, కాంపాటి వెంకన్న, డి నాగరాజు,నాగేశ్వరరావు, ఫకీరు సాహిబ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని గెలిపించండి.. అభివృద్ధి అంటే ఏమిటో చూపిస్తాం

- **గడప గడపకు మాజీమంత్రి సంభాని..**
- **21వరోజు సత్తుపల్లి నియోజకవర్గంలో జోరుగా కొనసాగుతున్న హాథ్ సే హాథ్ జోడో యాత్ర**

**(సత్తుపల్లి-విజయంన్యూస్)**

రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి అధికారాన్ని అప్పగిస్తే పరిపాలనంటే ఏంటో.. అభివద్ధి అంటే ఎలా ఉంటుందో ప్రజలందరికి చూపిస్తామని ఏఐసీసీ సభ్యులు,టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ కోరారు. సత్తుపల్లి నియోజకవర్గంలో 21వ రోజు హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలంలోని పడమర లోకవరం, లోకవరం, పాయపూరు, హనుమాతండా గ్రామాలలో మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ ఆధ్వర్యంలో హాత్ సే హాత్ యాత్ర కొనసాగగా, హాజరైన సంభాని చంద్రశేఖఱ్ కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఇంటి ఇంటికి తిరుగుతూ.. కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని తెలుపుతూ రాహుల్ గాంధీ సందేశ పత్రముతో పాటు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై



రూపొందించిన చార్జిషీట్ ని ప్రజలకు అందజేశారు. ఈ సందర్భంగా సంభాని చంద్రశేఖర్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ మోసపూరితమైన హామీలు ఇచ్చి అధికారాన్ని దక్కించుకొని ప్రజల సంక్షేమాన్ని తుంగలో తొక్కారణి బిఆర్ఎస్ పై విరుచుకుపడ్డారు. మూడు ఎకరాల భూమి ఇస్తామని.. డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని ,రైతు రుణమాఫీ చేస్తామని మోసం చేశారు, ఉద్యోగాల పేరుతో నిరుద్యోగుల జీవితాలని చీకటిమయం చేశారని, ప్రభుత్వ అసమర్థత వలన పేపర్ లీకులతో నోటిఫికేషన్లు రద్దు చేసి వారి ఆశలపై నీళ్లు చల్లారని మండిపడ్డారు, వర్షాల వలన దెబ్బతిన్న పంటలకు తక్షణమే నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హస్తానికి 5వేళ్లు - అధికారంలోకి రాగానే ప్రజలకు 5మేళ్లు.. హామీ గురించి తెలియజేస్తూ ఏకకాలంలో రైతు రుణమాఫీ 2 లక్షల చేస్తామని, ఆడబిడ్డలకు రూ. 500కి గ్యాస్ సిలిండర్ అందిస్తామని, ఇందిరమ్మ ఇంటికి రూ.5 లక్షల సాయం చేస్తామని అన్నారు. ఇంట్లో ఇద్దరు వృద్ధులు ఉంటే కనీస పెన్షన్ రూ.5000 ఇస్తామని, మొదటి ఏడాది 2 లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామని హామినిచ్చారు. ఇందిరమ్మ కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని, ప్రతి సంక్షేమపథకాన్ని కాంగ్రెస్ నిర్వర్తిస్తుందని, భవిష్యత్తులో రాబోయేది రైతురాజ్యమని, పేదప్రజల బ్రతుకులు మారే కాలం ఆసన్నమైందని ప్రజలతో తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డి, స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, కల్లూరు మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీనివాస రెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి గోపాలస్వామి, పాయపూరు శర్మ, ఎస్సీ సెల్ లింగపోగు కృష్ణ, బిసి సెల్ పుల్లారావు, పోతురాజు నరేంద్ర యారకారెడ్డి బసివిరెడ్డి, గుగులోత్ శంకర్, కోలా కృష్ణయ్య, పోతురాజు నరేంద్ర, కల్లేపల్లి రమేష్, చుక్కా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో ఘనంగా పొంగులేటి జన్మదిన వేడుకలు

**(ఖమ్మం-విజయంన్యూస్)**



జాతీయ నాయకుడు, తమిళనాడు సహ ఇంచార్జ్ పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన పురస్కరించుకొని దార్ల శంకర్ ఆధ్వర్యంలో త్రీటౌన్ లో శ్రీనివాస్ నగర్ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి దార్ల శంకర్ మాట్లాడుతూ ప్రజల కోసం ఎప్పుడైనా సరే ముందుండే వ్యక్తి సుధాకర్ రెడ్డిని వారి జన్మదినాన్ని శ్రీనివాస నగర్లో నిర్వహించడం మాకు చాలా గర్వకారణం అని అదేవిధంగా అయ్యప్ప స్వామి గుడిలో కూడా పూజలు నిర్వహించడం జరిగింది అన్నారు .జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్ మరియు జిల్లా కార్యదర్శి నకిరికంటి వీరభద్రం మాట్లాడుతూ ఖమ్మం ముద్దుబిడ్డ మాజి ఎమ్మెల్సీ అయినా పొంగులేటి సుధాకర్ రెడ్డి ఖమ్మం జిల్లా కు చాలా పనులు తీసుకొచ్చి ఆ పనులను తొందరగా పూర్తి చేసిన ఘనత సుధాకర్ రెడ్డిని అలాంటి నాయకుడి జన్మదిన వేడుకల్లో మేము పాల్గొటం మాకు చాలా అదృష్టమని అన్నారు. ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ప్రజల కోసం పాటుపడే సుధాకర్ రెడ్డి జన్మదినంక వేడుకల్లో పాల్గొన్న మాకు చాలా అదృష్టమని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ అలికా అంజయ్య, త్రీ టౌన్ మండల అధ్యక్షుడు కొనతం లక్ష్మీనారాయణ, మండల జనరల్ సెక్రటరీలు శాసనాల సాయిరాం, మహిళా జిల్లా నాయకురాలు కొలిపాక శ్రీదేవి, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి పమ్మి అనిత, మృత్యుంజయరావు నాగరాజు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఉచితంగా బస్ పాసులు పంపిణీ

**తల్లాడ మార్చి 21 (విజయం న్యూస్)**

దివ్యాంగులు ఆర్టీసీ వారు అందించే రాయితీతో కూడిన బస్పాసులను సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీని ఆదరించాలని తల్లాడ ఎంపీడీవో బి.రవీందర్ రెడ్డి సర్పంచ్ పొట్టేటి.సంధ్యారాణి కోరారు. మంగళవారం తల్లాడ రైతు వేదికలో ఏర్పాటు చేసిన దివ్యాంగుల బస్సు పాస్ మేళా, కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వారు పాల్గొని ప్రసంగించారు. అర్హులైన దివ్యాంగులు 50% రాయితీతో కూడిన బస్సు పాసులతో పల్లె వెలుగు ఎక్స్ప్రెస్ డీలక్స్ బస్సులలో ప్రయాణించవచ్చునని వారు అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిఎం రాజ్యలక్ష్మి ప్రత్యేక చొరవ తీసుకొని తల్లాడలో క్యాంపు ఏర్పాటు చేయడం



పట్ల వారు కృతజ్ఞతలు తెలిపారు. అర్హులైన దివ్యాంగులు అందరికీ సత్తుపల్లి ఆర్టీసీ వారు 50% రాయితీతో కూడిన బస్సు పాసులను అర్హులైన దివ్యాంగులకు మా గ్రామానికి వచ్చి ఇక్కడనే అందజేయడం ఆనందకరంగా ఉందని సర్పంచ్ పి సంధ్యారాణి అన్నారు.సుదూర ప్రాంతాల నుండి సత్తుపల్లి ఆర్టీసీ డిపో వరకు ప్రయాణం చేయలేని దివ్యాంగుల బాధలను అర్థం చేసుకొని డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గ్రామపంచాయతీలలో ఇలాంటి దివ్యాంగుల బస్సు పాస్ మేళ క్యాంపులను ఏర్పాటు చేయడం హర్షించదగిన విషయమని అన్నారు. ఐడి కార్డు కొరకు ఆర్టీసీ వారికి అందించే రుసుము కూడా చెల్లించలేని స్థితిలో దివ్యాంగులు ఉన్నారని సర్పంచ్ పొట్టేటి సంధ్యారాణి సహృదయంతో ఆర్టీసీ వారికి చెల్లించడం సంతోషకరమని ఎంపీడీవో రవీందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో తల్లాడ పంచాయతీ ఈవో వై సువర్ణ ఉమా, పొట్టేటి బ్రహ్మారెడ్డి, సత్తుపల్లి డిపో లాజిస్టిక్స్ ఎగ్జిక్యూటివ్ ఎస్కే మునీర్ పాషా,సిబ్బంది కిన్నెర ఆనందరావు, కంచి శాంసన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# దేశానికే దిక్సూచి తెలంగాణ కంటి వెలుగు

## ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు

**తల్లాడ మార్చి21 (విజయం న్యూస్)**

తెలంగాణలో అమలవుతున్న కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పేర్కొన్నారు.మంగళవారం ఉదయం మిట్టపల్లి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచింది తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు నేడు అన్ని రాష్ట్రాలు అవలంబించాలన్న ఆలోచనలో పడ్డాయని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మాగంటి కృష్ణయ్య,ఎంపీడీవో రవీంద్రారెడ్డి,ప్రభుత్వ వైద్యాధికారి రత్న మనోహర్, ఎంపీఓ కొండపల్లి శ్రీదేవి, ఎంపీటీసీ కోపెల కనకయ్య, నాయకులు తూము వీరభద్రరావు,పంచాయతీ సెక్రెటరీ ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా హాస్పిటల్ పొరుగు సేవల వార్డ్ బాయ్‌లను కొనసాగించాలి..

## ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో ఏరియా డి లలిత్ కుమార్‌కి వినతిపత్రం అందజేత



**మణుగూరు మార్చి 21( విజయం న్యూస్)**

మణుగూరు ఏరియా హాస్పిటల్‌లో పొరుగు సేవల వార్డు బాయ్‌లను కొనసాగించాలని కోరుతూ ఐఎఫ్‌టీయు ఆధ్వర్యంలో ఏరియా ఎస్ ఓటుజిఎండి లలిత్ కుమార్‌కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరిలోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా ప్రాంతీయ వైద్యశాలలో గత కొన్ని సంవత్సరాలుగా పొరుగు సేవల వార్డు బాయ్ ఏడు మస్టర్లకు గాను 9 మంది పనిచేస్తున్నారనీ ఇందులో ఐదుగురు సింగరేణి భూ నిర్వాసిత మల్లేపల్లి గ్రామానికి చెందిన వారు (ఎస్ సి) మిగిలిన వారు స్థానికులు ఈ పనినే ఉపాధిగా నమ్ముకుని తమ కుటుంబాలను పోషించుకుంటున్నారనీ అంతే కాకుండా కరోనా సమయంలో కూడా వెనుకంజ వేయకుండా క్వారంటైన్ సెంటర్లో వార్డ్ బాయ్ లుగా సేవలు అందించారనీ ,అలాగే సాధారణ వైద్య సేవలలో కానీ, అంబులెన్స్ లో వార్డు బాయ్ సేవలలో కానీ, సమీప గ్రామాలలో సింగరేణి ఉచిత వైద్య శిబిరాలలో కానీ సింగరేణి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యుల, సమీప గ్రామాల ప్రజల ప్రశంసలు అందుకున్నారని చెప్పటంలో అతిశయోక్తి లేదనీ, వీరిని త్వరలో తొలగించబోతున్నారనే వార్త నేపథ్యంలో వీరి సేవలకు గుర్తింపుగా కానీ లేదా సింగరేణి సామాజిక సేవలో భాగంగా కానీ వీరిని ఇక్కడే కొనసాగించేలా తిరిగి టెండర్ వచ్చేలా మీరు కృషి చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు .ఈ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏరియా అధ్యక్షులు అంగోత్ మంగీలాల్, వార్డ్ బాయ్ లు ఆర్.విద్యాసాగర్, ఏ. శంకర్, జె. వేణు జి. సురేందర్, కె. నర్సింహారావు, కె. రాము, కె. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సిఎండి శ్రీధర్‌ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన సండ్ర

**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

నేషనల్ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గా తెలంగాణ రాష్ట్ర క్యాడర్ కు చెందిన సీనియర్ ఐఏఎస్ అధికారి సింగరేణి సిఎండి శ్రీధర్ ఇటీవల నియమితులవ్వగా హైదరాబాదు నందు వారి కార్యాలయంలో నడిమెట్ల శ్రీధర్ ని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సిఎండిగా విధులు నిర్వహిస్తున్న నడిమట్ల శ్రీధర్ జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్గా నియమితులవటం సంతోషకరమైన విషయమని ఎమ్మెల్యే సండ్ర వెంకటరయ్య అన్నారు.



# జన చైతన్య యాత్ర కొరకు మోటార్ సైకిల్ ర్యాలీ..



**మణుగూరు మార్చి 21( విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వినుపాక నియోజకవర్గం మణుగూరు పట్టణంలోప్రజా సంక్షేమం లౌకికవాదం రాజ్యాంగ పరిరక్షణ కొరకు దేశవ్యాప్త పిలుపులో భాగంగా రాష్ట్రస్థాయిలో జరుగుతున్న జనచైతన్య యాత్ర లోపాల్గొనేందుకు మణుగూరు నుండి మోటార్ సైకిల్ ర్యాలీ బయలుదేరింది. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయం వద్ద సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు జెండా ఊపి యాత్రను ప్రారంభించారు .మార్చి 19 నుండి 21 వరకు భద్రాద్రి కొత్తగూడెంలో జన చైతన్య యాత్ర కొనసాగుతుంది అందులో భాగంగా మంగళవారం ఉదయం పినపాక నియోజకవర్గంలో గలసారపాకలో ప్రవేశిస్తుంది. యాత్రకు స్వాగతం పలికేందుకు మణుగూరు నుండి వారి మోటార్ సైకిల్ ర్యాలీ సారపాక వరకు వెళ్ళింది .సారపాక ,బూర్గంపాడు ,బంజారా, పాల్వంచ ,కొత్తగూడం వరకు రెండు బహిరంగ సభలో పాల్గొంటారని నాయకులు తెలిపారు .ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు లెనిన్ బాబు, ప్రసాద్ ,ఉప్పతల నరసింహారావు ,మాచరపు లక్ష్మణరావు ,మడి నరసింహారావు ,సత్ర పల్లి సాంబశివరావు అధిక సంఖ్యలో సిఐటియు సిపిఎం నాయకులు పాల్గొన్నారు.



# నేడే ఉగాది..

**ఏన్కూరు మార్చి 21 (విజయం న్యూస్)**

తెలుగువారు ప్రత్యేకంగా జరుపుకునే పండుగలో ఉగాది పండుగ అగ్రస్థానంలో ఉంటుంది. తెలుగు నూతన సంవత్సరం ప్రారంభమయ్యేది ఈరోజునే పంచాంగం ప్రకారం ప్రతి ఏటా చైత్ర శుద్ధ పాడ్యమినాడు ఉగాది పర్వదినాన్ని జరుపుకుంటారు ఉగాది పండుగను తెలుగు సంవత్సరాది అని అంటారు పండుగను తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక కేరళ బెంగాల్ అస్సాం మహారాష్ట్ర తదితర రాష్ట్రాల్లో కూడా విశేషంగా జరుపుకుంటారు ఇంటి గుమ్మాలకు మామిడి తోరణాలను కట్టి అలంకరిస్తారు ఇంటిముందు ముగ్గులు వేసి వసంత లక్ష్మిని స్వాగతిస్తారు. ఈ రోజున షడ్రుచుల ఉగాది పచ్చడి సాయంత్రం వేళ పంచాంగ శ్రవణం వినిపిస్తారు విజయాల్లో ఆరోగ్య సంపద సుఖశాంతులతో ఉండాలని దేవతలను ప్రార్థిస్తారు.

# పాఠశాలల్లో పౌష్టికాహారం పంపిణీ

**ఏన్కూరు మార్చి 21 (విజయం న్యూస్)**

ఏన్కూర్ లోని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల వారి ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలల్లో పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు బాలికల ఉన్నత పాఠశాల కస్తూరిబా బాలికల విద్యాలయం జూనియర్ కళాశాలలో పౌష్టికాహారం కిట్లను అందజేశారు ఆయుష్ వైద్య విధానం పట్ల అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఎండిఓ అశోక్, ఉప సర్పంచ్ వేముల రమేష్ ,డాక్టర్ శంకర్, ప్రిన్సిపాల్ ఉషారాణి, సుభాషిణి, ఫార్మసిస్ట్ అరుణ, ఎస్ ఎన్ ఓ శైలజ పాల్గొన్నారు.



# కృషి వలుడు 'రాయల'

**ప్రశ్న: రాయల నాగేశ్వరరావు స్వగ్రామం ఎక్కడ..?**
రాయల: ముదిగొండ మండలం, వెంకటాపురం గ్రామం..

**ప్ర: తల్లిదండ్రులు, భార్య పిల్లలు వివరాలు..?**
రా: రాయల కమలమ్మ,వెంకటేశ్వర్లు దంపతులకు ముగ్గురు సంతానం ఉంది. అక్క సీతమ్మ, నేను, తమ్ముడు శ్రీనివాస్. ఇక నా భార్య పద్మ,పిల్లలు శ్రీలీల, శ్రీలేఖ ఇద్దరు కూడాసాఫ్ట్ వేర్ ఇంజనీరింగ్ చదువుకున్నారు.

**ప్ర: విద్యాభ్యాసం సంగతేంటి..?**
రా: నేను బీఈ(బ్యాచలర్ ఆఫ్ ఇంజనీర్) చదువుకున్నాను.

**ప్ర: రైతుకుటుంబం నుంచి వచ్చిన రాయల రాజకీయం వైపు ఎందుకు వెళ్లారు**
రా: మాది రైతు కుటుంబం.. నేను, తల్లిదండ్రులు కూడా వ్యవసాయం చేసుకున్నాము.. ఇప్పటికి వ్యవసాయం చేస్తున్నాము. మా నాన్న కమ్యూనిస్టు పార్టీ నాయకుడిగా పనిచేసేవారు..నేను మొదటి నుంచి కూడా చదువు, ఉద్యోగం వైపు అడుగు పడింది. కానీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకుడిగా ఉంటూ ఉద్యోగం చేయలేకపోయాను. రాజకీయం వైపు అడుగులు వేయాల్సి వచ్చింది.

**ప్ర: రాజకీయాలు వద్దు.. బీఈ చదివి ఉద్యోగం చేసుకోవాలని ఎవరైనా చెప్పారా..?**
రా: నేను ఇంజనీరింగ్ చేసిన తరువాత ఉద్యోగం కోసం ప్రయత్నం చేశాను. అప్పుడు పాలేరు షుగర్ ప్యాక్టరీలో ఇంజనీరింగ్ ఉద్యోగం అవకాశం వచ్చింది. చాలా తక్కువ జీతంతో అక్కడ పనిచేశాను. అప్పుడున్న పరిస్థితుల్లో ఆ డబ్బులు సరిపోయేవి కాదు.. చాలా ఇబ్బందులు పడ్డాను. ఆ తరువాత మధుకాన్ గ్రానైట్ ప్యాక్టరీలో మరో మూడు వందలు ఎగ్రస్టా ఇస్తానంటే అందులో చేరాను. అక్కడ చాలా ఏళ్లు పనిచేశాను.


**ప్ర: గ్రానైట్ పరిశ్రమకు ఎప్పుడు వచ్చారు..?**
రా: నేను మధుకాన్ లో పనిచేస్తున్న సమయంలో ఓ మిత్రుడు ప్యాక్టరీ ఏర్పాటు చేద్దామని వచ్చారు. మొదటిగా అంగీకరించలేదు. రెండేళ్ల తరువాత 2000 సంవత్సరంలో చిన్నతరహా పరిశ్రమను స్థాపించాం. అది కూడా పాలేరు నియోజకవర్గంలోనే. మధుకాన్ ప్యాక్టరీలు తరువాత మేమే స్థాపించడం జరిగింది.

**ప్ర: గ్రానైట్ పరిశ్రమ మేలు చేసిందా..?**
రా: ఉద్యోగం చేస్తున్న సమయంలో చాలా కష్టపడ్డాను. వచ్చిన జీతంలో 500 మిగులుస్తూ కుటుంబాన్ని సాకుతూ వచ్చాను. నేను మా తల్లిదండ్రులపై ఆధారపడలేదు. నా కష్టంతో ఎదగాలనేదే నా లక్ష్యం. అందుకే చాలా కష్టపడి పని చేస్తున్న సమయంలో గ్రానైట్ పరిశ్రమను ఏర్పాటు చేయడం, ఒక క్వారీ తీసుకోవడం. ఆ క్వారీ కోసం నానా తంటాలు పడటం. చాలా ఇబ్బందులు ఎదుర్కోవడం. ఎందుకు వచ్చాను రా బాబు అనుకున్న రోజులు కూడా చాలా ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో దేవుడు కరుణించి మంచి క్వారీ రావడం, అందులో మంచి రాయి పడటం నాకు కలిసివచ్చింది. ఆ తరువాత తిరిగి చూడలేదు.

**ప్ర: గ్రానైట్ పరిశ్రమ కోసం చాలా కష్టపడ్డారంటగా..?**
రా: గ్రానైట్ పరిశ్రమ స్థాపించిన తరువాత నేను చాలా కష్టపడ్డాను. ఆ తరువాత యూనియన్ బాధ్యతలు నాకు అప్పగించారు. ఉమ్మడి రాష్ట్రం చిన్నపరిశ్రమల యూనియన్ కు అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఆ తరువాత తెలంగాణ రాష్ట్రానికి చిన్నతరహా పరిశ్రమల సంఘం అధ్యక్షుడిగా 18ఏళ్ల నుంచి పనిచేస్తున్నాను. నేను వద్దు అంటున్నప్పటికి నాపై నమ్మకంతో ఆ బాధ్యతను కొనసాగిస్తున్నారు.

**ప్ర: గల్లి నుంచి ఢిల్లీ వరకు గ్రానైట్ కోసం పోరాటం చేశారంటగా..?**
రా: గ్రానైట్ పరిశ్రమను రక్షించుకోవడం కోసం నా ఆధ్వర్యంలో గల్లి నుంచి ఢిల్లీ వరకు పోరాటం చేశాము. జంతర్ మంతర్ వద్ద పోరాటం చేశాం. అనేక సార్లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై యుద్ధం చేశాం. సక్సెస్ అయ్యాం. ఇప్పుడు గ్రానైట్ పరిశ్రమ కష్టాల్లో ఉంది.. అదుకునే విషయంలో తెలంగాణ ప్ఠభుత్వం విఫలమైంది.. మాటిస్తున్నారే తప్ప అచరణలో సాధ్యం కావడం లేదు.

**ప్ర: పాలేరులో పోటీ చేశారు కదా..? ఎలా అనిపించింది..?**
రా: రాజకీయ ఓనమాలు కూడా మాకు తెలియదు. కొత్తపార్టీ. అభిమానులు ఎక్కువ మంది ఉన్నారు. డబ్బులు అంతగా లేవు. గెలుస్తామనేదానికంటే అనుభవమైన వస్తుందనే ఆలోచన ఉండేది.. గెలవడం కోసం చాలా కష్టపడ్డాము. అయినప్పటికి సీపీఎం, కాంగ్రెస్ మధ్యలో నాకు సుమారు 20వేల ఓట్లు వచ్చాయి. అయితే ఆ ఎన్నికలు మాత్ర చాలా అనుభవాన్ని నేర్పించాయి.



**ప్ర: కాంగ్రెస్‌లో ఎప్పుడు చేరారు..?**
రా: 2010 సంవత్సరంలో చిరంజీవి ప్రజారాజ్యం పార్టీని కాంగ్రెస్ లో వీలనం చేశారు. అదే రోజు మేమంతా కాంగ్రెస్ పార్టీలో వీలినం అయ్యాము. అప్పటి నుంచి ఇప్పటి వరకు కాంగ్రెస్ లోనే ఉన్నాం.

**ప్ర: పాలేరులో పోటీ చేసిన తరువాత మళ్లీ తిరిగి ఎందుకు పోటీ చేయలేదు..?**
రా: కాంగ్రెస్ పార్టీలో చేరిన తరువాత 2014, 2018 ఎన్నికల్లో టిక్కెట్ కోసం చాలా ప్రయత్నం చేశాం. ఒకనాకో దశలో 2016 ఉప ఎన్నికల్లో, 2018లో టిక్కెట్ వస్తుందని ఆశించాము. కానీ 2016లో రాంరెడ్డి వెంకట్ రెడ్డి సతిమణికి, 2018లో కందాళ ఉపేందర్ రెడ్డికి టిక్కెట్ ఇచ్చారు. అయినప్పటికి నేను పార్టీ మారకుండా, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఇప్పటి వరకు పనిచేస్తున్నాను.

**ప్ర: ప్రస్తుతం టిక్కెట్ రేసులో మొదటి స్థానంలో ఉన్నారు.. టిక్కెట్ వస్తునుకుంటున్నారా..?**
రా: 2010 నుంచి కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నాను. ఆ నాటి నుంచి నేను ప్రయత్నం చేస్తున్నాను. కానీ కాంగ్రెస్ పార్టీ అవసరాల కోసం నేను ఆగాల్సి వచ్చింది.. ఇప్పుడు కూడా టిక్కెట్ ఆశిస్తున్నాను. టిక్కెట్ ఇస్తారనే ప్రగాడ నమ్మకం నాకు ఉంది.





**ప్ర: పార్టీలో పోటీ తత్వం ఎక్కువ ఉంది.. కొత్తవారికి అవకాశం రావోచ్చేమో..? అప్పుడు..?**
రా: నాకు టిక్కెట్ ఇవ్వమని అడుగుతున్నాను. టిక్కెట్ కోసం కాకుండా పార్టీ బలోపేతం కోసం పాలేరు నియోజక వర్గంలో పనిచేస్తున్నాను. చాలా ఖర్చు చేస్తున్నాం కూడా. ఒక వేళ టిక్కెట్ రాకపోయిన. కొత్తగా ఎవరైనా వేరే పార్టీ నుంచి ప్రధాన నేతలు వచ్చి టిక్కెట్ అడిగిన, వారికి ఇచ్చిన నేను కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా..? నాకు టిక్కెట్ వచ్చిన రాకపోయిన కాంగ్రెస్ అభ్యర్థి విజయం కోసం కష్టపడి పోరాటం చేసి గెలిపిస్తాం.

**ప్ర: పార్టీ మారాలని చాలా ఒత్తిడి తీసుకొచ్చారని తెలిసింది..?**
రా: అవును. 2014లో టీఆర్ఎస్ పార్టీ నుంచి పోటీ చేయాలని కేటీఆర్ నుంచి ఆహ్వానం అందింది. పార్టీ మారలేదు. 2016లో ఉప ఎన్నిక జరుగుతున్న సమయంలో ఆహ్వానం అందింది. వెళ్లలేదు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ప్రస్తుతం ఉన్నవారు కూడా పార్టీ మారమని చాలా ఒత్తిడిచేశారు. కానీ చివరి శ్వాస వరకు కాంగ్రెస్ పార్టీలోనే ఉంటా.

**ప్ర: మీరు ఎమ్మెల్సీగా పోటీ చేసి అధికార టీఆర్ఎస్ ను భయపెట్టారు..? ఏంటీ..మీదైర్యం.**
రా : స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాకు ఓటింగ్ చాలా తక్కువ ఉంది. కేవలం 67 ఓట్లు మాత్రమే మాకు ఉన్నాయి. అయినప్పటికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నాకు బీఫామ్ ఇచ్చింది. ఓడిపోతామని తెలిసినప్పటికి కూడా ఫైట్ చేయాల్సిందేనని నిర్ణయించుకున్నాను. అందుకే అధికార పార్టీపై పోటీ చేశాను. 67 ఓట్లు మాకు ఉంటే 242 ఓట్లు నాకు వచ్చాయి. అందుకు చాలా సంతోషంగా ఉంది. నాపై నమ్మకం ఉంచి ఓట్లేసిన ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపాను.

**ప్ర: ఎమ్మెల్సీగాపోటీ చేసిన సమయంలో బెదిరింపులు రాలేదా..?**
రా: చాలా బెదిరింపులు వచ్చాయి.. చాలా మంది మిత్రులు అధికారపార్టీతో, సీఎం కేసీఆర్ తో ఎందుకు అంటూ ఉచిత సలహాలు ఇచ్చారు. అయినప్పటికి నేను బెదరలేదు. నీ సంగతి చూస్తామని కూడా హెచ్చరించారు. ఆయన నేను భయపడలేదు.. భవిష్యత్ లో కూడా భయపడను. ఒకానోక దశలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధిలు భయపడిపోయారు.. ఎక్కడ ఓడిపోతామోననే భయంతో ఓటర్లను ఇతర ప్రాంతాలకు గోవాలాంటి ప్రాంతాలకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.

**ప్ర : పాలేరు కాంగ్రెస్‌కు కంచుకోట.. మరోసారి ఆ కోట నిలుస్తుందా..?**
రా: పాలేరు నియోజకవర్గం ఎప్పటికి కాంగ్రెస్ కు కంచు కోటనే. దళిత,గిరిజన, బహుజన, అన్ని వర్గాల ప్రజలు జీవించే చైతన్యవంతమైన నియోజకవర్గం ఇది. అలాంటి నియోజకవర్గంలో కాంగ్రెస్ అనేక సార్లు గెలిచింది. రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుంది.

**ప్ర: రాయల నాగేశ్వరరావు సేవామంతుడు అనే పేరుంది...?**
రా: నేను రాజకీయాల కోసం సేవ చేయలేదు. నేను ప్యాక్టరీ ప్రారంభించిన నాటి నుండే నా పాలేరు నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనే ఆలోచనతో సేవా కార్యక్రమాలు చేశాను. గుడ్లు, బడులు, పేదలకు, పిల్లల చదువులకు, పేద మహిళల పెండ్లీలకు సేవ చేశాను. వందలాధి దేవాలయాలకు గ్రానైట్ ఇచ్చాము. నిరుపేదల ఇండ్లకు గ్రానైట్ ఉచితంగా ఇచ్చాము.

**ప్ర: సేవ చేస్తారు.. కానీ ప్రచారం చేసుకోరు అనే మాట వాస్తవమేనా..?**
రా: ఎస్. నాకు సేవ చేయాలనే ఆలోచనే ఉంది తప్ప. దానిని రాజకీయంగా వాడుకోవాలనే ఆలోచన లేదు. ఇప్పటికి పాలేరు నియోజకవర్గంతో పాటు ఇతర నియోజకవర్గాలకు కూడా అనేక సేవా కార్యక్రమాలు చేశాను. ఏనాడు పేపర్లో వేయించుకోవడం కానీ, సోషల్ మీడియాలో పోస్టింగ్ లు పెట్టడం కానీ చేయలేదు. కోట్లాధి రూపాయల వరకు సేవ చేసి ఉంటాను. కానీ నేటికి ఒక్క పేపర్ కటింగ్ లేదు.

**ప్ర: ఒక వైపు ఎమ్మెల్యే అర్థిక చేయూతనందిస్తున్నారు..మీ వైపు నుంచి..?**
రా: నేను కూడా సేవకార్యక్రమాలు చేస్తూనే ఉన్నాను. కానీ అంత పెద్ద మొత్తంలో కాకుండా నాస్థాయికి తగ్గట్లుగా చేసుకుంటూ వెళ్తున్నాను. సేవా కార్యక్రమాలు రాజకీయం కోసమే..ఓట్ల కోసమో..కాదు. నా వంతు సహాయం అంతే. దానిని రాజకీయం చేయాల్సిన అవసరం లేదు.

**ప్ర: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఏం చేసింది..?**
రా: కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అన్ని సౌకర్యాలను కల్పించింది.. ప్రస్తుతం మనం భూమి మీద బతుకుతున్నామంటే అందులో కావాల్సిన అన్ని సౌకర్యాలను కాంగ్రెస్ ఇచ్చింది. రవాణా, రోడ్లు, నీళ్లు, నిధులు, నియామకాలు, శాశ్వత ప్రాజెక్టులు, సింగరేణి, స్టీలు ఇలా కాంగ్రెస్ పార్టీ చేయలేనదంటూ ఏమి లేదు. వ్యవసాయానికి కరెంట్ సౌకర్యం, యాంత్రలక్ష్మిపథకం, రుణమాఫీ, ఎత్తిపోతల పథకాలు, కొత్తకొత్త పంటలను పరిచయం చేయడం. స్కూళ్లు, దేవాలయాలు, పర్యాటకం ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయి.

**ప్ర: కాంగ్రెస్ పై మీకు నమ్మకం ఏంటీ..?**
రా: కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ.. పేదలకు ఆభయాన్నిచ్చే పార్టీ.. పేదలు నమ్మిన పార్టీ..పేద ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ.. పేదల కోసం పనిచేసే వారికి గుర్తింపునిచ్చే పార్టీ.. అందుకే ఆ పార్టీపై నాకు నమ్మకం ఉంది.. రాబోయే ఎన్నికల్లో అవకాశం ఇస్తారనే నమ్మకం నాకు ఉంది.. ఆ నమ్మకమే నన్ను ముందుకు తీసుకెళ్తుంది.